జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం 7 నవంబర్ 2026
పేజీలు : 8

పీఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. ఏదులాపురం మున్సిపాలిటీలో 38 కుటుంబాలకు ఆర్థిక సాయం..



ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి : పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో అక్టోబర్ నెలలో మృతి చెందిన వారి కుటుంబాలకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక సహాయం అందజేశారు. ఒక్కో కుటుంబానికి రూ. 10,000 చొప్పున మొత్తం 38 కుటుంబాలకు ఆర్థిక తోడ్పాటునిచ్చారు. ఏదులాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపాలిటీ అధ్యక్షులు బానోత్ కిషోర్ హాజరై బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో.. పలువురు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జీఓ 59 క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- దరఖాస్తుల విచారణకు 12 బృందాల ఏర్పాటు
- ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకోవాలి
- విచారణ అధికారులకు అవసరమైన సమాచారం,పత్రాలు అందించి సహకరించాలి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జీఓ 59 క్రింద భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన దరఖాస్తుదారులు ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం 500 గజాల లోపు ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించిన జాబితా ప్రకారం ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న జీఓ 59 దరఖాస్తుల విచారణ చేపట్టేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు.కొణిజెర్ల మండలంలో 84,సింగరేణి 3,కామేపల్లి 8,వైరాలో 193,బోనకల్ 2,చింతకాని 151,ముదిగొండ 82,నేలకొండపల్లి 7,మధిర 206,ఎర్రుపాలెం 12,కల్లూరులో - మిగతా5లో

13వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన....

కార్యక్రమానికి హాజరైన తుంబూరి దయాకర్ రెడ్డి....

మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు...

ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుండి పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జ్ తుంబూరి - మిగతా8లో



ప్రాచీన మానవ నివాస ఆనవాళ్లు.

వెలుగులోకి విలువైన పురావస్తు ఆధారాలు.

క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర

టీ.ఎస్. పొలం గట్లు...కంప చెట్లు మధ్య నడుస్తూ కలెక్టర్ పరిశీలన.



పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీని గడువులోగా పూర్తి చేయాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

ఖమ్మం జిల్లాలో సివిల్ సప్లైస్‌కు పెండింగ్‌లో ఉన్న 1.06 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జనవరి 31, 2027లోగా అందించాలి

ప్రతి నెల కనీసం 35 వేల మెట్రిక్ టన్నుల బియ్యం డెలివరీ చేయాలి

గడువులోగా బియ్యం అందించని మిల్లర్లను డిఫాల్ట్ మిల్లర్లుగా పరిగణిస్తాం

మిల్లింగ్, రవాణా ఛార్జీల బిల్లులను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేసి సమర్పించాలి

పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీపై రైస్ మిల్లర్లు, అధికారులతో సమీక్షించిన అదనపు కలెక్టర్, జిఎం సివిల్ సప్లయ్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి జిల్లాలో రబీ 2024-25, ఖరీఫ్ 2025-26 సీజన్లకు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యం డెలివరీని వేగవంతం చేసి,నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను, రైస్ మిల్లర్లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సివిల్ సప్లైస్ కమీషనర్ కార్యాలయ జీఎం రాజేందర్, డీజీఎం ఇర్ఫాన్ లతో కలిసి సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొని పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీ,మిల్లర్ల వారీగా బియ్యం సరఫరా పురోగతి, బకాయి బిల్లుల చెల్లింపులపై సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రబీ 2024-25, ఖరీఫ్ 2025-26 సీజన్లకు సంబంధించిన పెండింగ్ సీఎంఆర్ బియ్యాన్ని మిల్లర్లు వెంటనే సరఫరా చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బియ్యం డెలివరీ పూర్తి చేసేందుకు ప్రతి మిల్లర్ ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.నిర్ణీత గడువులోగా సీఎంఆర్ బియ్యం సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించ వద్దని, గడువులోగా బియ్యం అందించని మిల్లర్లను నిబంధనల ప్రకారం డిఫాల్ట్ మిల్లర్లుగా పరిగణించడం జరుగుతుందని స్పష్టం చేశారు. పెండింగ్ నిల్వలను ఎప్పటి కప్పుడు తగ్గించుకుంటూ, సివిల్ సప్లైస్‌కు బియ్యం సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.మిల్లర్ల బకాయి బిల్లులను త్వరితగతిన చెల్లించాలి.మిల్లర్లకు చెల్లించాల్సిన మిల్లింగ్ ఛార్జీలు, రవాణా ఛార్జీలకు సంబంధించిన బిల్లులను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా స్థాయిలో ఏ ఒక్క బిల్లు కూడా పెండింగ్‌లో ఉంచకుండా, బిల్లుల పరిశీలన, ఆమోదం, తదుపరి చెల్లింపుల ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.మిల్లర్లకు రావాల్సిన అన్ని రకాల పెండింగ్ చెల్లింపులను త్వరితగతిన క్లియర్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని జీఎం రాజేందర్ కు తెలిపారు.బియ్యం డెలివరీ లక్ష్యాలను సాధించడంతో పాటు మిల్లర్లకు రావాల్సిన బకాయిల చెల్లింపుల్లో కూడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటా మని పేర్కొన్నారు.అధికారులు,మిల్లర్లు సమన్వయంతో పనిచేస్తూ సీఎంఆర్ బియ్యం డెలివరీని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వారానికి నిర్దేశించిన పురోగతిని సాధించేలా నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ సూచించారు.సివిల్ సప్లైస్ కమీషనర్ కార్యాలయ జీఎం రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సీఎంఆర్ బియ్యం డెలివరీ పెండింగ్ లో 18 లక్షల మెట్రిక్ టన్నులు సివిల్ సప్లైస్‌కు చేరాల్సి ఉందని తెలిపారు. పెండింగ్ సీఎంఆర్ బియ్యం డెలివరీని వేగవంతం చేసేందుకు ప్రతి జిల్లాలో సమావేశాలు నిర్వహిస్తూ సమీక్షిస్తున్నామని పేర్కొన్నారు.ఖమ్మం జిల్లాలో మొత్తం 1.25 లక్షల మెట్రిక్ టన్నుల సీఎంఆర్ బియ్యం డెలివరీ పెండింగ్‌లో ఉండగా, అందులో 1.06 లక్షల మెట్రిక్ టన్నులు సివిల్ సప్లైస్‌కు అందించాల్సి ఉందని తెలిపారు. సివిల్ సప్లైస్‌కు పెండింగ్‌లో ఉన్న 1.06 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని జనవరి 31, 2027లోగా తప్పనిసరిగా అందించాలని మిల్లర్లకు సూచించారు.ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రతి నెల కనీసం 35 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ప్రతి వారం సీఎంఆర్ డెలివరీ పురోగతిపై సమీక్ష నిర్వహించి, మిల్లర్ల వారీగా సరఫరా వివరాలను పరిశీలిస్తామని, నిరంతరం ఫాలోఅప్ చేస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, డిఎం సివిల్ సప్లయ్ మల్లికార్జున బాబు, రైస్ మిల్లర్లు, సంబంధిత సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కల్తీ మద్యం పై కలకలం...! జోరుగా విక్రయాలంటూ...

ఫిర్యాదు పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు.

విద్యుత్ శాఖ డీఈఈ...సామాజిక కార్యకర్త కోటేశ్వరరావు.





నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రజా జ్యోతి: మండలం లో కల్తీ మద్యం జోరుగా సాగుతుందని.. ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవటం లేదని...ఓ అధికారి, సామాజిక కార్యకర్త ఆరోపిస్తూ..:సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. కల్తీ మద్యం పై సోషల్ మీడియా హల్ చల్ చేయటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని పలు గ్రామాలలో నకిలీ మద్యం ను విక్రయాలు చేపడుతున్నారని...మంగాపురంతండా కు చెందిన టీజీఎస్పీడీసీఎల్ లైజనింగ్ ఆఫీసర్, సామాజిక కార్యకర్త ధీరావత్ కోటేశ్వరరావు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. హైద్రాబాద్ కేంద్రం గా తయారు చేస్తున్న నకిలీ మద్యం ను మండలం లో విక్రయాలు చేపడుతున్నారని ఆరోపించారు. అనధికారంగా తయారవుతున్న మందు వలన ఇటు ప్రజలు అనారోగ్యం కు గురవుతున్నారని ఆరోపించారు. అటు ప్రభుత్వ ఆదాయం కు గండి కొడుతున్నారన్నారు. ఈ విషయం పై ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని ఆరోపించారు. స్థానికంగా తయారయ్యే నాటు సారా మరియు కల్తీ మద్యం కు యువత దూరంగా ఉండాలని సూచించారు. చిన్న వయస్సులోనే అనారోగ్యం భారిన పడి జీవితాలు నాశనం చేసుకుంటున్నారన్నారు. కల్తీ మద్యం విక్రయాల పై ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేసి నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు. ఈ విషయం పై ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి ని వివరణ కోరగా....విషయం తమ దృష్టికి . రాలేదన్నారు. అయినప్పటికీ వెంటనే క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ చేయిస్తామన్నారు. కల్తీ మద్యం పట్ల కఠినంగా వ్యవహరిస్తుమన్నారు.

జపనీస్, జర్మన్, ఫ్రెంచ్ మరియు కొరియన్ విదేశీ భాషల్లో ఉచిత ఫౌండేషన్ కోర్సులు

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలోని తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ ఉ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ ద్వారా మైనారిటీ అభ్యర్థులకు హైదరాబాద్ కేంద్రముగా 45 రోజుల పాటు జపనీస్, జర్మన్,ఫ్రెంచ్, కొరియన్ విదేశీ భాషల్లో ఉచిత ఫౌండేషన్ కోర్సులు నిర్వహించనున్నట్లు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మహ్మద్ ముజాహిద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్ఎస్ సి,ఇంటర్,డిగ్రీ అర్హత కలిగిన మైనారిటీ అభ్యర్థులు ముస్లిం,క్రిస్టియన్,సిక్కు,బౌద్ధులు, జైనులు, పార్సీ నవంబర్ 10 తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అన్నారు.ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 9704003002 ను సంప్రదించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ కంచం కోటేశ్వరరావు



చింతకాని నవంబర్ 06 ప్రజాజ్యోతి : మధిర నియోజకవర్గంలో పాడి పరిశ్రమను అభివృద్ధి చేసి గ్రామీణ కుటుంబాలకు అదనపు ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో ఇంద్రమ్మ డెయిరీ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రెండు పాడి గేదెల చొప్పున అందజేస్తున్నారు.ఇందులో భాగంగా మత్కేపల్లి గ్రామానికి చెందిన మరకల రాములు,దర్శ భద్రమ్మలకు తాజాగా రెండేసి పాడి గేదెలను అందజేశారు.గత నెలలో మరో ముగ్గురు లబ్ధిదారులకు కూడా రెండేసి పాడి గేదెలను పంపిణీ చేసినట్లు తెలిపారు.భవిష్యత్తులో అర్హులైన మరింత మంది లబ్ధిదారులను ఎంపిక చేసి కార్యక్రమాన్ని కొనసాగిస్తూ గ్రామీణ కుటుంబాలకు పాడి పరిశ్రమ ద్వారా ఉపాధి, అదనపు ఆదాయం కల్పించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ జోనల్ ఇంచార్జ్ కంచం కోటేశ్వరరావు తెలిపారు. పాడి గేదెలను అందుకున్న లబ్ధిదారులు తమకు ఆర్థికంగా అండగా నిలుస్తున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

దీపావళి వేడుకల సందర్భంగా ప్రజలకు ఆరోగ్య, భద్రతా సూచనలు

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డి రామారావు

శ్వాసకోశ, అలెర్జీ బాధితులకు ప్రత్యేక సలహాలు,శబ్ద కాలుష్య నివారణ చర్యలు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఈ నెల 8వ తేదీన జరుపుకోనున్న దీపావళి పండుగను పురస్కరించుకుని,జిల్లా ప్రజలందరూ ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ, సురక్షితంగా వేడుకలు జరుపుకోవాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి రామారావు విజ్ఞప్తి,టపాసులు కాల్చే సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలతో పాటు, పొగ వల్ల వచ్చే అలెర్జీ సమస్యలు మరియు అధిక శబ్దం వల్ల కలిగే దుష్ప్రభావాల నివారణపై ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు జారీ చేశారు. శ్వాసకోశ, అలెర్జీ బాధితులకు ప్రత్యేక జాగ్రత్తలు,టపాసుల నుండి వెలువడే సల్ఫర్ డయాక్సైడ్ వంటి రసాయనాల పొగ వల్ల ఆస్తమా,శ్వాసకోశ ఇబ్బందులు, అలర్జీ ఉన్నవారికి తీవ్ర సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని,ఆస్తమా,బ్రోంకైటిస్,క్రానిక్ అలెర్జీ సమస్యలతో బాధపడేవారు, వృద్ధులు మరియు చిన్నపిల్లలు బాణాసంచా ఎక్కువగా కాల్చే సమయంలో ఇళ్లలోనే ఉండాలని ,కిటికీలు, తలుపులు మూసి ఉంచడం మంచిదని,బయటకు రావలసి వస్తే తప్పనిసరిగా ఎన్-95 లేదా తగిన నాణ్యమైన మాస్కులు ధరించాలని,ఇన్‌హేలర్లు సిద్ధంగా ఉంచుకోవాలి: ఆస్తమా రోగులు తమ ఇన్‌హేలర్లు, నెబ్యులైజర్లు,రెగ్యులర్ అలర్జీ మందులను అందుబాటులో ఉంచుకోవాలని,. శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది ఎదురైతే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రానికి వెళ్లాలని,కళ్ల రక్షణ,కళ్లలో మంటలు, దురద వంటి అలర్జీ సమస్యలు రాకుండా టపాసులు కాల్చేటప్పుడు ప్రొటెక్టివ్ గ్లాసెస్ (రక్షణ కళ్లద్దాలు) ధరించడం మంచిదని , కంట్లో నలుసులు పడితే రుద్దకుండా చల్లని నీటితో కడగాలని,తీవ్రమైన శబ్దం చేసే బాణాసంచా వల్ల వినికిడి లోపం, మానసిక ఆందోళన,రక్తపోటు పెరగడం వంటి ముప్పులు పొంచి ఉన్నాయని,ఇయర్ ప్లగ్స్ వాడండి,అధిక శబ్దం వచ్చే ప్రదేశాల్లో ఉన్నప్పుడు చెవులలో దూది లేదా ఇయర్ ప్లగ్స్ పెట్టుకోవడం ద్వారా కర్ణభేరిపై ఒత్తిడి పడకుండా కాపాడుకోవచ్చని, విపరీతమైన శబ్దాలు గర్భిణీ స్త్రీలకు, నవజాత శిశువులకు, గుండె జబ్బులు ఉంటే హానికరమని, వారు శబ్దం ఎక్కువగా ఉండే ప్రాంతాలకు దూరంగా, ప్రశాంతమైన గదుల్లో విశ్రాంతి తీసుకోవాలని, పరిమిత సమయం, తక్కువ డెసిబెల్స్,రాత్రి 10 గంటల తర్వాత ఎక్కువ శబ్దం చేసే టపాసులు కాల్చకూడదని,పెంపుడు జంతువులు, వీధి జంతువులు అధిక శబ్దానికి తీవ్ర భయాందోళనలకు గురవుతాయి కాబట్టి వాటికి దగ్గరగా టపాసులు కాల్చవద్దని,బాణాసంచా కాల్చే సమయంలో సాధారణ జాగ్రత్తలను తీసుకోవాలని,పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్దలు దగ్గరుండి పర్యవేక్షించాలని ,ఒంటరిగా పిల్లల చేతికి బాణాసంచా ఇవ్వకూడదని, టపాసులు కాల్చే ప్రదేశంలో ముందుజాగ్రత్తగా రెండు బకెట్ల నీరు, ఇసుకను సిద్ధంగా ఉంచుకోవాలని,సరైన దుస్తులు,వదులుగా ఉండే కాటన్ (నూలు) దుస్తులు,పాదాలకు చెప్పులు ధరించాలని ,పట్టు, నైలాన్,సింథటిక్ దుస్తులు ధరించరాదని,చేతిలో పట్టుకుని వెలిగించడం, ముఖానికి దగ్గరగా ఉంచడం అత్యంత ప్రమాదకరమని,. అప్పటికే వెలగని టపాసులను మళ్లీ వెలిగించే ప్రయత్నం చేయకూడదని,కాలిన గాయాల సంరక్షణ,ప్రథమ చికిత్స ఒకవేళ ప్రమాదవశాత్తు కాలిన గాయాలైతే వెంటనే తక్షణ చర్య,కాలిన వెంటనే ఆ భాగాన్ని 10 నుండి 15 నిమిషాల పాటు సాధారణ చల్లని నీటి ప్రవాహం కింద ఉంచాలని,చేయకూడని పనులు కాలిన గాయంపై మంచు గడ్డలు, టూత్‌పేస్ట్, నూనె, ఇంక్ వంటివి రాయకూడదని , బొబ్బలు వస్తే పగలగొట్టవద్దని,గాయాల వర్గీకరణ మొదటి డిగ్రీ చర్మం ఎర్రబడటం, స్వల్ప నొప్పి చల్లని నీటితో కడిగి మాయిశ్చరైజింగ్,యాంటీసెప్టిక్ లేపనం రాయాలని,రెండవ డిగ్రీ తీవ్రమైన నొప్పి, చర్మంపై బొబ్బలు ఏర్పడటం వెంటనే వైద్యుడిని సంప్రదించాలని,మూడవ డిగ్రీ లోపలి చర్మ పొరలు దెబ్బతినడం, చర్మం నల్లబడటం లేదా మొద్దుబారడం ఇది అత్యవసర పరిస్థితి, ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తరలించాలని,జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఏరియా ఆసుపత్రులు,ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి లో బర్న్స్ ట్రయేజ్, అత్యవసర చికిత్సలో శిక్షణ పొందిన వైద్యులు,నర్సింగ్ సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటారని,కాలిన గాయాలకు అవసరమైన మందులు, ఆయింట్‌మెంట్లు, ఐవీ ఫ్లూయిడ్స్ మరియు అలెర్జీ, ఆస్తమా బాధితుల కోసం అవసరమైన మందులను తగినంత నిల్వ ఉంచడం జరిగిందని, బాణాసంచా విక్రయ కేంద్రాల వద్ద అగ్నిప్రమాద నివారణకు నీరు, ఇసుక బకెట్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించామని,ఏదైనా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు వీలుగా టపాసుల విక్రయ ప్రాంతాల వద్ద 108 అంబులెన్స్ వాహనాలను ముందస్తుగా మోహరించడం జరుగుతుందని, ఏదైనా అత్యవసర వైద్య సహాయం లేదా ప్రమాదం జరిగిన వెంటనే 108 లేదా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాల్సిందిగా ప్రజలను కోరడమైనది. ప్రజలందరూ బాధ్యతాయుతంగా, పర్యావరణహితంగా మరియు సురక్షితమైన వాతావరణంలో దీపావళి వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నాం.

ధూప్ సింగ్ కు నివాళులు అర్పించి మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్.



కారేపల్లి, నవంబర్ 6, ప్రజా జ్యోతి : సింగరేణి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన మాదారం స్టీల్ ప్లాంట్ సీనియర్ మేనేజర్ వాగ్య తండ్రి లావుడ్యా ధూప్ సింగ్ శుక్రవారం మృతి చెందారు. దూప్ సింగ్ మృత దేహాన్ని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ధూప్ సింగ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. మాజీ ఎమ్మెల్యే వెంట నాయకులు అజ్మీర వీరన్న, సింగరేణి యూనియన్ నాయకులు గుగులోత్ శంకర్, దారావత్ రాంజీ, భూక్య రాంకిషోర్ నాయక్, గుగులోత్ హారు, జర్పుల చందర్, బానోత్ వెంకటియా, గ్రామ పెద్దలు గుగులోత్ నారాయణ, గుగులోత్ కుమార్, గుగులోత్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడికి పరామర్శ.



కారేపల్లి, నవంబర్ 6, ప్రజా జ్యోతి: సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు తలారి చంద్ర ప్రకాష్ అనారోగ్యంతో హైదరాబాదులో ఒమేగా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆయనను శుక్రవారం సింగరేణి మండల మాజీ రైతు బంధు కన్వీనర్ గుగులోతు శ్రీను నాయక్, మాజీ దుబ్బ తండ ఎంపీటీసీ దారావత్ పాండ్యా నాయకులు పరామర్శించారు. చంద్ర ప్రకాష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. చంద్ర ప్రకాష్ ను పరామర్శించిన వారిలో శ్రీనన్న ముఖ్య అనుచరులు కట్ల శ్రీనివాసరావు, పాత కమలాపురం గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూరి తిరుపతయ్య గ్రామ పెద్దలు కాటిన్ని రామారావు తదితరులు ఉన్నారు.

ఘనంగా వైరా ఎమ్మెల్యే కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుక.

హాజరైన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి.





కారేపల్లి, నవంబర్ 6 ప్రజా జ్యోతి: వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్ కుమార్తె డాక్టర్ గాయత్రి-రామ్ నాయక్ వివాహ నిశ్చయ వేడుక శుక్రవారం హైదరాబాదులో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు, అధికారులు తరలి వెళ్లారు. ఈ నిశ్చితార్థ వేడుకకు రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ పొరిక బలరాం నాయక్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, యశస్విని రెడ్డి, కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి, పీఆర్వో దూదిపాళ్ల విజయ్ కుమార్, ప్రభుత్వ సలహాదారులు రామచంద్రనాయక్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సుడా చైర్మన్ పువాళ్ల దుర్గా ప్రసాద్, గిడ్డంగుల శాఖ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్క్ ఫెడ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొర్రా రాజశేఖర్, సింగరేణి మండల జర్నలిస్టులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు.

ఉద్యమాల తోటే ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు ఉండవ్

రెండవ పి ఆర్ సి కోసం టీఎస్ యుటిఎఫ్ రాజీలేని పోరాటం

సిపిఎస్ రద్దు చేస్తాం, పెండింగ్ బిల్లులు, డిఏల హామీ సంగతి ఏమిటి

పిడిఎఫ్ అభ్యర్థి కొల్లి సత్యనారాయణ విజయం కోసం కృషి



బోనకల్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): ఉద్యమాలతోటే ఉపాధ్యాయుల సమస్య పరిష్కారం అవుతాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉపాధ్యాయ, ఉద్యోగులకు సమస్యలు ఉండమని ఆనాడు నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించారని, రెండవ పిఆర్సి కోసం టీఎస్ యుటిఎఫ్ రాజీలేని పోరాటం నిర్వహిస్తుందని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా సిపిఎస్ రద్దు, పెండింగ్ డిఏలు, బిల్లులు సాధన కోసం ప్రభుత్వంపై అలుపెరగని పోరాటాలు చేస్తామని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ స్పష్టం చేశారు. మండల పరిధిలోనే రావినూతల గ్రామంలో టీఎస్ యుటిఎఫ్ 11వ మండల మహాసభ ఆ సంఘం మండల అధ్యక్షుడు గార్లపాటి చిన్న రంగారావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా ఆ సంఘం జెండాని సీనియర్ నాయకురాలు దాచేపల్లి అరుణకుమారి ఆవిష్కరించారు. సంతాప తీర్మానాన్ని పి గోపాల్ రావు ప్రవేశపెట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు పెండింగ్, ప్రైవేట్ అనేది ఉండదని ప్రకటించారని కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పెండింగ్ లు కొనసాగుతూనే ఉన్నాయని విమర్శించారు. ఉద్యమాలతోటే సమస్యల పరిష్కారం అవుతాయని ఆ ఉద్యమాలలో ఉపాధ్యాయులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పోరాటాలలోకి నూతన టీఎస్ యుటిఎఫ్ కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో జేఏసీలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో కూడా కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఉపాధ్యాయులను నమ్మించే ప్రయత్నం చేయగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు చావా రవి చీఫ్ సెక్రటరీ అనుసరిస్తున్న విధానాలపై ఘాటుగా స్పందించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డీఏల విషయంపై జేఏసీ నాయకులతో సమావేశమైన సందర్భంలో ప్రభుత్వం ఒక డి ఏ మాత్రమే ఇస్తామని ప్రకటించగా టీఎస్ యుటిఎఫ్ మాత్రం రెండు డిఏ లు ఇవ్వాలని సమావేశాన్ని బహిష్కరించిందన్నారు. ఆ తర్వాత ప్రభుత్వం దిగివచ్చి రెండు డిఏలు ఇస్తామని ప్రకటించిందన్నారు. ఇది టిఎస్ యుటిఎఫ్ సాధించిన విజయం అన్నారు. దేశవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రైతుల ఉద్యమాలు ఉగ్రరూపం దాలుస్తున్నాయన్నారు. దేశంలో 13 కోట్ల మందికి ఓట్లు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం చేసిందని విమర్శించారు. దేశవ్యాప్తంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం జరుగుతుందన్నారు. పోరాటంతో చివరకు సర్ విధానాన్ని తొలగించి, ఎస్ ఎస్ ఆర్ విధానాన్ని అమలు చేస్తామని జ్ఞానేశ్ కుమార్ ప్రకటించారన్నారు. యుద్ధోన్మాదిగా మారిన డోనాల్డ్ ట్రంప్ పార్టీకి మధ్యంతర ఎన్నికలలో ప్రజలు ఓడించి తగిన గుణపాఠం చెప్పారన్నారు. అమెరికాలో ఆర్థిక సంక్షోభం ఫలితంగానే డోనాల్డ్ ట్రంప్ ను ప్రజలు ఓడించారన్నారు. ఓట్ చోరీ ని అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టబద్దుర్ల ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థి కొల్లి సత్యనారాయణ విజయం కోసం టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు నిత్యం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు, జిల్లా కార్యదర్శులు అనుమల కోటేశ్వరరావు, షేక్ నాగూర్ వలి, మధిర తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి వినోద్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, ఆ సంఘం మాజీ నాయకులు నీలం లక్ష్మీనారాయణ, పి నాగరత్నం, రైతు సంఘం నాయకులు కిలారు సురేష్, ఉపాధ్యక్షులు బి సౌభాగ్య లక్ష్మి, పి గోపాల్ రావు, కోశాధికారి పి నరసింహారావు, మండల ఆడిటర్ ఎం నరేంద్రసింహ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వ ఉంచిన దీపావళి టపాసులపై టాస్క్‌ఫోర్స్ దాడులు రూ.లక్ష డెబై ఐదు వేల విలువైన టపాసులు స్వాధీనం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి దీపావళి పండుగ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా టపాసులు నిల్వ ఉంచి విక్రయించే వారిపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఖమ్మం నగరంలోని బుర్హన్ పూరం లోని నాగ వెంకటసాయి కిరాణా దుకాణంలో అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులపై టాస్క్‌ఫోర్స్ సిఐ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి సుమారు 1,75,000 వేల రూపాయల విలువైన టపాసులను స్వాధీనం చేసుకొని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు.ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా టపాసులను నిల్వ ఉంచడం,విక్రయించడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ప్రమాదం కలిగించే విధంగా నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.దీపావళి పండుగను ప్రజలందరూ సురక్షితంగా జరుపుకోవాలని, అనుమతులు కలిగిన విక్రయ కేంద్రాల నుంచే టపాసులు కొనుగోలు చేయాలని సూచించారు. అక్రమ టపాసుల నిల్వలు, విక్రయాలపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

బాధ్యతకు, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

బేతుపల్లి వరదల నేపథ్యంలో ప్రజల భద్రతే ధ్యేయంగా క్షేత్రస్థాయి సేవలలో నిలిచిన కీర్తి కలెక్టర్ దివాకర్ టీ.ఎస్

జిల్లా కలెక్టర్ సేవలకు టిడబ్ల్యూజేఎఫ్ జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ అర్వపల్లి నగేష్ లు ఘన సత్కారం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి : అధికారం అంటే హోదా కాదు,ప్రజల కష్టాల్లో అండగా నిలిచే బాధ్యత. ఆ బాధ్యతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్.ను తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మామిడి సోమయ్య యూనియన్ టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నానబాల రామకృష్ణ అర్వపల్లి నగేష్,యూనియన్ సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతుపల్లి చెరువు ఘటన నేపథ్యంలో కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. స్వయంగా ఘటనా స్థలాన్ని సందర్శించి, గత రెండు రోజులుగా విశ్రాంతి లేకుండా భద్రతా చర్యలను పర్యవేక్షిస్తూ,సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. మరోసారి ఇలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలపై ప్రత్యేక దృష్టి సారించారు.విపత్కర పరిస్థితుల్లో అధికారి స్పందించే వేగమే ప్రజలకు కొండంత భరోసా. బాధ్యతను విధిగా కాకుండా మానవత్వంతో నిర్వర్తించినప్పుడే ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకోగలరు.అంటూ జర్నలిస్టులు కలెక్టర్ సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు మాట్లాడుతూ అధికారి అంటే ఏసీ గదుల్లో కూర్చొని ఆదేశాలు జారీ చేయడం మాత్రమే కాదు.ప్రజలు ఆపదలో ఉన్నప్పుడు వారి మధ్యకు వెళ్లి, వారి కన్నీళ్లకు భరోసా ఇవ్వడం. ప్రజల ప్రాణాలే పరమావధిగా భావించి క్షేత్రస్థాయిలో పనిచేసిన కలెక్టర్ దివాకర్ టీ.ఎస్.నిజమైన ప్రజాసేవకుడిగా నిలిచారు.అని కొనియాడారు.పదవులు హోదాను ఇస్తాయి..కానీ ప్రజల కోసం చేసే సేవే గౌరవాన్ని తెచ్చిపెడుతుంది. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు చూపిన చొరవ,బాధ్యతాయుతమైన పర్యవేక్షణ ఎప్పటికీ అభినందనీయం" అని పేర్కొన్నారు.సన్మానానికి స్పందించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యత అని, బేతుపల్లి ఘటనను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన అన్ని పటిష్టమైన భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు.ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదు.ప్రజల భద్రత కోసం ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలి" అనే సందేశాన్ని కలెక్టర్ తన కార్యాచరణ ద్వారా చాటిచెప్పారని టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు అభిప్రాయపడ్డారు.ప్రజా సమస్యలపై స్పందించే అధికారులు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తారని,



బేతుపల్లి ఘటనలో కలెక్టర్ అదనపు జిల్లా కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి గౌస్ పాషా చూపిన చొరవ ప్రజల్లో అధికార యంత్రాంగంపై నమ్మకాన్ని మరింత పెంచుతుందని జర్నలిస్టులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు నానబాల రామకృష్ణ,ప్రధాన కార్యదర్శి అర్వపల్లి నగేష్, నేషనల్ కౌన్సిల్ మెంబర్స్ ఎలుగోటి వెంకట్,కప్పల మధు,స్టేట్ కౌన్సిల్ మెంబెర్స్ బంక మన్మధరావు,మామిడాల వీరబాబు, జిల్లా ఉపాధ్యక్షులు లింగాల రామ్మూర్తి,చిన్నంశెట్టి రాంబాబు, పామర్తి నాగె శ్వరావు, మల్లెబోయిన,లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

ఇందిరా డైరీతో మహిళల ఆర్థిక అభివృద్ధికి బాటలు

పాడి గేదెలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలి

ఎఎంసి చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు





చింతకాని నవంబర్ 06ప్రజాజ్యోతి (ప్రతినిధి): మండల కేంద్రమైన చింతకాని రైతు వేదికలో ఏపీఎం నాగ పుల్లారావు అధ్యక్షతన ఇందిరా డైరీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు పాల్గొని డైరీ లబ్ధిదారులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా అంబటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు, మధిర శాసనస భ్యులు మల్లు భట్టి విక్రమార్క మహిళల ఆర్థిక స్వావలంబనకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. సుమారు 15 సంవత్సరాల క్రితమే మన ప్రియతమ నాయకురాలు, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ పేరు మీద ఇందిరా డైరీ కార్యక్రమానికి రూపకల్పన చేయడం జరిగిందని గుర్తు చేశారు ప్రస్తుత ప్రజా పాలనలో మహిళల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోలిపాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ద్వాక్రా మహిళలకు సబ్సిడీపై పాడి గేదెలను అందించే కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు.“పాడి గేదెల ద్వారా ప్రతిరోజూ పాలు ఉత్పత్తి చేసి విక్రయించడం వల్ల మహిళలకు నిరంతర ఆదాయ మార్గం ఏర్పడుతుందని, వ్యవసాయానికి అనుబంధంగా పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం ద్వారా కుటుంబ ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని తెలిపారు. మహిళలు కేవలం లబ్ధిదారులుగా మిగిలిపోకుండా, స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా ఎదిగి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పాడి గేదెలను ప్రతి ఒక్కరూ బాధ్యతగా సంరక్షించాలని, వాటిని ఇతర అవసరాలకు వినియోగించకుండా పాడి ఉత్పత్తి పెంపునకు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గేదెలకు సకాలంలో పశువైద్య సేవలు, పౌష్టికాహారం, తగిన సంరక్షణ అందించడంతో పాటు పాలు ఉత్పత్తి, ఆదాయ వివరాలను సక్రమంగా నిర్వహించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.మహిళల చేతుల్లో ఆర్థిక స్వావలంబన ఉంటేనే కుటుంబాలు,గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి మహిళ ఆర్థికంగా బలోపేతం కావాలని అంబటి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు.అలాగే పాడి పరిశ్రమ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు స్థానికంగా పాల ఉత్పత్తి పెరుగుతుందని,రైతులకు వ్యవసాయంతో పాటు అదనపు ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు.ఇందిరా డైరీ పథకం విజయవంతం కావడానికి అధికారులు,ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సమన్వయంతో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, వెటర్నరీ ఏడీ పండరి బాబు,మండల వెటర్నరీ వైద్యులు రాంజీ,చింతకాని శ్రీనివాసరావు,నాగులవంచ గ్రామీణ అభివృద్ధి శాఖ డైరీ పర్యవేక్షకులు లక్ష్మణరావు, చింతకాని సర్పంచ్ కిలారి మనోహర్ బాబు,జిల్లా ఆత్మ డైరెక్టర్ కొప్పుల గోవిందరావు, మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బందెల నాగార్జున,ఎస్కే కాసిం,వెలుగు సీసీలు,గ్రామ దీపికలు, శ్రీఇందిరా డైరీ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రాధికా రాణి స్కిన్ కేర్ హాస్పిటల్ వైరా రోడ్ ఖమ్మం

పీడీఆర్ఎన్ థెరపీ,చర్మ సంరక్షణలో ఒక విప్లవాత్మక అడుగు

డాక్టర్ రాధిక రాణి కండుల ఎం డి, డి వి ఎల్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి చర్మ సౌందర్యం, నిపుణుల వైద్య రంగంలో సరికొత్త ఆవిష్కరణ అయిన ‘పీడీఆర్ఎన్ థెరపీ, చర్మానికి అద్భుతమైన ప్రయోజనాలను చేకూరుస్తుందని నిపుణులు వెల్లడిస్తున్నారు. చర్మాన్ని మెరుగుపరచడంలో ఈ థెరపీ ఎంతగానో ఉపయోగపడుతుందని వార్తలు వస్తున్నాయి. ?ఈ థెరపీకి ముఖ్యమైన అంశములు చర్మానికి లోతైన మరమ్మత్తు పీడీఆర్ఎన్ థెరపీ చర్మ కణాల స్థాయి నుంచి లోతుగా మరమ్మత్తు చేసి,చర్మాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది. కొల్లాజెన్ వృద్ధి : ఇది చర్మంలో కొల్లాజెన్ ఉత్పత్తిని గణనీయంగా పెంచుతుంది,తద్వారా చర్మం దృఢంగా, యవ్వనంగా మారుతుంది. సమ చర్మపు రంగు :చర్మపు రంగును మెరుగుపరిచి, అసమానతలను తొలగించి ఏకరీతిగా ఉండే కాంతివంతమైన ఛాయను అందిస్తుంది.

దీర్ఘకాలిక తేమ : చర్మానికి కావలసిన తేమను దీర్ఘకాలం పాటు అందించి, పొడిబారకుండా కాపాడుతుంది.

మంట నివారణ గుణాలు: చర్మంలోని మంట మరియు చికాకును



తగ్గించడంలో ఇది సమర్థవంతంగా పనిచేస్తుంది.

మైక్రోనీడ్లింగ్‌తో పీడీఆర్ఎన్:

చర్మాన్ని యవ్వనంగా మార్చే ప్రక్రియలో భాగంగా, మైక్రోనీడ్లింగ్‌తో కలిపి పీడీఆర్ఎన్‌ను ఉపయోగిస్తున్నారు. ఇది చర్మం లోపలికి సులభంగా ఇంకిపోయి,స్పష్టమైన,శాశ్వత ఫలితాలను ఇస్తుందని, చర్మపు నిర్మాణాన్ని మెరుగుపరుస్తుందని నిపుణులు పేర్కొంటున్నారు.

టీఎస్ యుటిఎఫ్ మండల కార్యదర్శిగా గుగులోత్ రామకృష్ణ

మండల అధ్యక్షుడిగా గార్లపాటి చిన రంగారావు



బోనకల్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల మహాసభ మండల పరిధిలోని రావినూతల గ్రామంలో శుక్రవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు గార్లపాటి చిన రంగారావు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. మండల ప్రధాన కార్యదర్శిగా రావినూతల గ్రామ వాసి పెద్ద బీరువల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గుగులోత్ రామకృష్ణ, మండల అధ్యక్షుడిగా బోనకల్ స్టేషన్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు గార్లపాటి చిన రంగారావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బి సౌభాగ్య లక్ష్మి, పి గోపాల్ రావు, కోశాధికారిగా పీ నరసింహారావు, మండల ఆడిటర్ గా ఎం నరేంద్రసింహ, కార్యదర్శులుగా ఎం నారాయణ, కే సురేష్, ఏ నాగేందర్, జి నిర్మల, సిహెచ్ కోటేశ్వరరావు, వి రామారావు, గంగాభవాని ఎన్నికయ్యారు. ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ గా జే కోటయ్య ఎన్నికయ్యారు.

జీఓ 59 క్రింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విచారణను వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

213,పెనుబల్లి 216,తల్లాడ 39,తిరుమలాయపాలెంలో 79,వేంసూర్ 266, సత్తుపల్లిలో 1662, ఖమ్మం అర్బన్ 1255,ఖమ్మం రూరల్ 270,కూసుమంచి 445,రఘునాథపాలెంలో 212 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల విచారణను వేగవంతం చేసేందుకు మొత్తం 12 బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ బృందాల్లో 17 మంది జిల్లా స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించి, వారికి అవసరమైన శిక్షణ అందించిన అనంతరం దరఖాస్తుల విచారణ 30 రోజుల్లోగా చేపట్టాలని ఆదేశించినట్లు వెల్లడించారు.ప్రస్తుతం సంబంధిత జిల్లా అధికారులు వారికి కేటాయించిన దరఖాస్తులను పరిశీలిస్తూ విచారణ ప్రక్రియను కొనసాగిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుదారులు విచారణ సమయంలో సంబంధిత అధికారులకు అవసరమైన సమాచారం,పత్రాలు అందించి పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు.ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని అర్హులైన దరఖాస్తుదారులు సద్వినియోగం చేసుకొని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూములను క్రమబద్ధీకరించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆ ప్రకటనలో కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేతిపంపు ప్రారంభం

ప్రారంభించిన బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ

విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించిన గ్రేస్ సర్వీస్ సొసైటీ

ప్రజలకు సేవ చేయడమే తమ సంస్థ లక్ష్యం

గ్రేస్ సొసైటీ సంస్థ ప్రతినిధులు ఎర్నెస్ట్ పాల్



బోనకల్, నవంబర్ 06(ప్రజా జ్యోతి) : గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ పనిచేస్తుందని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. శుక్రవారం ఈ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేతిపంపును ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి కొండ మాట్లాడుతూ.. విద్యాసంస్థల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ఎంతో అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేతిపంపు ఏర్పాటు చేయడం సంతోషకరమని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి ప్రభుత్వ విద్యాసంస్థలకు సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధి బి. ఎర్నెస్ట్ పాల్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని, ఆ ఉద్దేశంతోనే బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేతిపంపును ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంత ముఖ్యమో, వారి ఆరోగ్యానికి స్వచ్ఛమైన తాగునీరు కూడా అంతే ముఖ్యమని అన్నారు. సమాజ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, సేవా దృక్పథంతో ముందుకు వస్తే ఎన్నో సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి మౌలిక అవసరాల కల్పనకు తమ సంస్థ కృషి కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ, ఉప సర్పంచ్ బానోత్ కొండా, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, కళాశాల ప్రిన్సిపాల్ లింగంలేని నళిని శ్రీ, అధ్యాపకులు, విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లింగంలేని నళిని శ్రీ, సర్పంచ్ బానోతు జ్యోతి కొండ, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి గ్రేస్ సర్వీస్ సొసైటీ ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లింగంలేని నళిని శ్రీ, అధ్యాపకులు జోనతాన్ బాబు, మోహన్, రాజేంద్ర కుమార్, లక్ష్మీకాంతం, పద్మావతి, రామకృష్ణ, రమేష్, రాజేంద్ర, తిరుపతి రావు, ప్రియ కుమార్ రెడ్డి, మురళీకృష్ణ, యశోద, శాంతి ప్రియ, యూడీసీ మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు షేక్ నౌశిక్, ఉప్పర శ్రీను, షేక్ మీరా సాహెబ్, పెద్దలు జరుపల శివకృష్ణ, నాగరాజు, పంచాయతీ సిబ్బంది సంస్థ ప్రతినిధులు జాను, బి. ఎర్నెస్ట్ పాల్, ఎస్. నరేష్ పాల్గొన్నారు.

ప్రతీ నీటి చుక్కను నిల్వ చేయాల్సిందే!

గ్రామ శివారులలో ఇంకుడు గుంతలు తీయాలి.

ప్రతిభ చూపిన పంచాయతీలకు జనవరి 26 న సన్మానం.

జూమ్ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్.



నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రజా జ్యోతి: ఎల్లినో ను తట్టుకునే విధంగా సిద్ధం కావాలని.. అందుకు ప్రతీ నీటి చుక్క ను నిల్వ చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వినోద్ కుమార్ సూచించారు: ఎంపీడీఓ, ఎంఈ వో, సర్పంచ్లు, కార్యదర్శులు, ఈజీఎస్ అధికారులతో శుక్రవారం జూమ్ సమావేశం ను నిర్వహించారు. పంచాయతీల వారీగా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సర్పంచ్ల నుంచి వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జలసిరి న్ పథకం లో నీటి నిల్వల పై అప్రమతంగా ఉండాలని సూచించారు. నీటిని, వృధా చేయకుండా ప్రతీ చుక్క ను నిల్వ చేసుకోవాలని సూచించారు. 'పంచాయతీలలో గ్రామ శివారు లో కమ్యూనిటీ ఇంకుడు గుంతలను తప్పకుండా తీయించాలని సూచించారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిధులతో గ్రామ సమాఖ్య భవనాలలో మరుగుదోడ్ల ను నిర్మించాలని సూచించారు. నవంబర్ 15 లోపు పూర్తి చేయాలని సూచించారు. వార్డుల వారీగా నీటి సంరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు. చేసిన పనిని సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేసుకోవాలని సూచించారు. అందుకు ప్రతీ పంచాయతీలో వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జలసిరి లో పనులు పూర్తి చేసిన పంచాయతీల సర్పంచ్లు, కార్యదర్శు లను జనవరి 26 న సన్మానం చేస్తామని పేర్కొన్నారు. ఈ జూమ్ సమావేశంలో ఆయా పంచాయతీలలో సర్పంచ్లు, కార్యదర్శిలు, ఈజీఎస్ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఈజీఎస్ ఈసీ శేషగిరిరావు, టీ.ఏ. లు యాకయ్య, గోపి, శైలజా, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

హామీలతో సరిపెట్టకుండా పరిహారం చెల్లించాలి!

రైతుల ఖాతాల్లో తక్షణమే నిధులు జమ చేయాలి: సీపీఐ



నెలకొండపల్లి, నవంబర్ 6 ప్రజా జ్యోతి : హామీలతో సరిపెట్టకుండా తక్షణమే నిధులు విడుదల చేసి రైతుల ఖాతాల్లో నష్టపరిహారం జమ చేయాలని సీపీఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో నేలకొండపల్లి మండలంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తుఫాన్ ప్రభావంతో వరి, మొక్కజొన్న, మిర్చి, పత్తి తదితర పంటలు దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నెలల తరబడి కష్టపడి సాగు చేసిన పంటలు చేతికొచ్చే సమయంలో దెబ్బతినడంతో రైతులు ఆర్థికంగా కుదేలయ్యారని అన్నారు. వరి, మొక్కజొన్న పంటలకు ఎకరాకు రూ.40 వేలు, మిర్చి, పత్తికి రూ.50 వేలు, ఉద్యాన పంటలకు రూ.30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, తక్షణమే పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఎస్.కె. సత్తార్, కనకబండి రామయ్య, రావెళ్ల కృష్ణ, బాలిన కృష్ణంరాజు, భూక్యా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలందరికీ ధనత్రయోదశి శుభాకాంక్షలు

మాజీ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత

ఖమ్మం ప్రతినిధి
ప్రజా జ్యోతి



ధనత్రయోదశి (ధన్తేరస్) పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ మాజీ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ పవిత్రమైన రోజున ప్రతి ఇంటా లక్ష్మీదేవి దివ్య అనుగ్రహం నిండి ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ధనత్రయోదశి శుభవేళ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సిరిసంపదలు, ఆయురారోగ్యాలు, నిరంతరం సంతోషం వెల్లివిరియాలి. శ్రీలక్ష్మీదేవి దివ్య కృపతో ప్రతీ కుటుంబంలోనూ ఐశ్వర్యాలు, జ్ఞానం,నూతన శుభారంభాలు కలగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో వెలుగులు నింపాలని కోరుకుంటూ శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దివ్య అనుగ్రహంతో ప్రతి ఇంటా ఐశ్వర్యాలు,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు నిండా లని.. మన జీవితాల్లో నూతన శుభారంభాలు వెల్లివిరియాలని కోరుకుంటూ, ప్రజలందరికీ మరో మారు ధనత్రయోదశి శుభాకాంక్షలు తెలిపిన దోరేపల్లి శ్వేత (మాజీ కార్పొరేటర్)

ప్రాచీన మానవ నివాస ఆనవాళ్లు







నేలకొండపల్లి, నవంబర్ 6 ప్రజా జ్యోతి : నేలకొండపల్లి పరిసర ప్రాంతాలలో ప్రాచీన మానవ, నివాసానికి . సంబంధించిన పలు ఆసక్తికరమైన ఆధారాలు వెలుగులోకి వచ్చాయని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. తెలిపారు. బౌద్ధక్షేత్రం పరిధిలోని ప్రాంతం ను గుర్తించేందుకు పురావస్తు శాఖ గత రెండు రోజులుగా తవ్వకాలు చేపట్టారు. ప్రాచీన మానవ నివాసానికి సంబందించిన పలు ఆధారాలు వెలుగులోకి వచ్చాయి. తవ్వకాలలో దాదాపు 2 వేల సంవత్సరాల నాడు ఈ ప్రాంతంలో నివాసం ఉన్నట్లు పలు ఆనవాళ్లను సేకరించారు. పురాతన కాలం నాటి బరియల్స్, నూనె గానులు, ఆ నాడు బౌద్ధులు వినియోగించిన పలు వస్తువులను తవ్వకాలలో గుర్తించారు. వీటిని జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. శుక్రవారం పరిశీలించారు. తవ్వకాలు జరిపిన బైరాగిగుట్ట, మోర్లబండ వాగు తో పాటు నాలుగు ప్రదేశాలను పరిశీలించేందుకు పొలం గట్లు...కంప చెట్లు, బండరాళ్ల పై కాలినడక దాటుకుంటూ స్వయంగా పరిశీలించారు. బౌద్ధ ప్రాంతం ఎంత వరకు విస్తరించిందని తెలుసుకోవటానికి ఎంత సమయం పడుతుందని కలెక్టర్ పురావస్తు శాఖాధికారులను కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..వారసత్వ శాఖ పురావస్తు అన్వేషణ బృందం నిర్వహించిన క్షేత్ర స్థాయి ఉపరితల సర్వే లో ప్రాచీన,ఇటుక నిర్మాణాలు లభ్యమయ్యాయన్నారు. ఈ నెల 5 నుంచి 7 వరకు క్షేత్ర స్థాయిలో అన్వేషణ చేపట్టిందన్నారు. బైరాగి గుట్ట, మెర్లబండ వాగు పరిసర ప్రాంతాలలో ప్రాచీన నివాస స్థలం విస్తరణ, భౌగోళిక పరిస్థితులు, ఉపరితలం పై కనిపిస్తున్న పురావస్తు ఆవశేషాలు పరిశీలించిందన్నారు.

క్షేత్ర స్థాయి సర్వేలో నాటి ప్రజలు దైనందిన జీవన విధానం, కళాత్మక నైపుణ్యం, వస్తు సంస్కృతిని ప్రతిబింభించే పలు విలువైన వస్తువులు పురావస్తులను గుర్తించి సేకరించారని తెలిపారు. వీటిలో ముఖ్యంగా మట్టి పూసలు, బండి చక్రం, రాతి రోకలి, ఎరుపు, నలుపు రంగు కలిగిన పాత్రలు, పెంకులు వంటి పురావస్తు ఆధారాలు లభించాయని కలెక్టర్ అన్నారు. సేకరించిన మృణ్మయ పాత్రల పెంకుల పై పుష్పాలంకరణల, బోటనవేలి ముద్రలు, తాడు ఆకారపు ఆలంకరణలు, పారాణిక ఆకృతులు, ముద్రిత అలంకరణలు గుర్తించారన్నారు. ఆనాటి కలెక్టర్ అన్నారు. సేకరించిన మృణ్మయ పాత్రల పెంకుల పై పుష్పాలంకరణల, బోటనవేలి ముద్రలు, తాడు ఆకారపు ఆలంకరణలు, పారాణిక ఆకృతులు, ముద్రిత అలంకరణలు గుర్తించారన్నారు. ఆనాటి ప్రజల పాత్రల తయారీ, సాంకేతిక పరిజ్ఞానం, కళాత్మకత అభిరు, సాంస్కృతిక సంప్రదాయాలను అధ్యయనం చేయటానికి ఉపయోగపడే ముఖ్యమైన ఆధారాలుగా భావిస్తున్నారని అన్నారు. వాటికి సంబంధించి ఇతర పురావస్తు ఆధారాల పై మరింత శాస్త్రీయత పరిశోధన చేపట్టాల్సిన అవసరం ఉందని బృంధం అభిప్రాయపడిందని కలెక్టర్ అన్నారు. తెలంగాణ లో నేలకొండపల్లి ప్రాంతం ముఖ్యమైన చారిత్రక పురావస్తు కేంద్రంలో ఒకటిగా గుర్తింపు పొందిందన్నారు. ఈ ఆధారాలతో ఈ ప్రాంత ప్రాచీన చరిత్ర ను. నివాస సంస్కృతిని మరింత లోతుగా అధ్యయనం చేయటానికి దోహదపడనున్నాయని, శాస్త్రీయ డాక్యూమెంటేషన్ ద్వారా మరిన్ని వివరాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పురావస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్.పి.నాగరాజు, ఏడీ మల్లు నాయక్, బీ.గంగాదేవి, ఆశ్విన్కుమార్, జిల్లా టూరిజం అధికారి సుమన్చక్రవర్తి, తహశీల్దార్ పి.రాంప్రసాద్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, ఎనిర్వాల్మెంట్ సంస్థ చైర్మన్ దుద్దెల రవికుమార్, నాయకులు మామిడి వెంకన్న, బోయిన వేణు. తదితరులు పాల్గొన్నారు.

మొరసు తుఫాన్ బాధితులను తక్షణమే ఆదుకోవాలి

సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్

నెలకొండపల్లి, నవంబర్ 6 ప్రజా జ్యోతి: మురసు తుఫాన్ ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపిఐ(ఎం) పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గత రెండు రోజులు క్రితం మురసు తుఫాను ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా వేలాది ఎకరాలలో చేతికొచ్చిన వరి, పత్తి పంటలు తీవ్రంగా దెబ్బ తినడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల సాగు కోసం ఆరుగాలం శ్రమించిన అన్నదాతలకు ప్రకృతి వైపరీత్యాలతో ప్రతి ఏటా తీవ్ర నష్టం వాటిల్లుతుందని తద్వారా రైతులు చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. ఒకవైపు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలతో తో రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోవడంతో పాటు, ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతలను ప్రతి ఏటా కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయన్నారు. భూమిని నమ్మిన రైతు బ్రతుకు రోజురోజుకు మరింత దుర్భరంగా మారుతుందని



ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు రైతులను తక్షణమే ఆదుకునేందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని డిమాండ్ చేశారు. మురసు తుఫాను ప్రభావంతో తీవ్రంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 50వేల రూపాయలు, పాక్షికంగా దెబ్బతిన్న పంటలకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ఉద్యమిస్తున్న అఖిల భారత కిసాన్ సభ జాతీయ మహాసభలు ఈనెల 15 నుండి 18 వరకు నల్లగొండ



పట్టణంలో ఉత్సాహపూరిత వాతావరణంలో కొనసాగుతున్నాయన్నారు. ఈ మహాసభలకు ఏఐకేఎస్ జాతీయ నాయకులతో పాటు దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో అనుభవజ్ఞులైన 2 వేల మంది రైతు ప్రతినిధులు హాజరవుతున్నారన్నారు. 15వ తేదీన లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలాదిమంది రెడ్ షర్టు వాలంటీర్ల కవాతుతో నల్లగొండ పట్టణమంతా ఎరుపుమయం కాబోతుందన్నారు. ఈ మహాసభలకు రైతులతోపాటు వ్యవసాయ కూలీలు, కార్మికులు, అన్ని వర్గాల ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, సీనియర్ నాయకులు ఏటుకూరి రామారావు, మందడపు మురళీకృష్ణ పాల్గొన్నారు.

13వ వార్డులో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన....

-మొదటిపేజీ తరువాయి

దయాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఏదులాపురం మునిసిపాలిటీ 13వ వార్డులో మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబుతో కలిసి సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో గత కొన్నేళ్లుగా నెలకొన్న రోడ్లు సమస్యలకు పరిష్కారం చూపుతూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు కౌన్సిలర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో మరియు బైరు హరినాథ్ బాబు సారవతో 13వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్టు ఆయన పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా రోడ్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న కాలనీవాసుల నిరీక్షణకు ఈ పనులతో తెరపడనుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిషోర్, కందుకూరి వెంకటనారాయణ, చిన్నబోయిన వెంకటనారాయణ, పెద్ద గొల్ల చిన్నబోయిన లక్ష్మీనారాయణ,13వ వార్డు ఇంచార్జ్ గోగుల శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు కాశి పోయిన శ్రీనివాసరావు,



ఉపాధ్యక్షులు సోమ సత్యనారాయణ, కార్యదర్శి గంగిశెట్టి కొండలరావు, మైనారిటీ అధ్యక్షులు షేక్ యాసిన్, ఉపాధ్యక్షులు షేక్ మౌలాలి, వార్డు యూత్ అధ్యక్షులు కాశి బోయిన నవీన్ మైనారిటీ యూత్ అధ్యక్షులు షేక్ అంజాద్, యూత్ ఉపాధ్యక్షులు సంపంగి రాజా, 9వ డివిజన్ అధ్యక్షులు బైరు ఉపేందర్,ముఖ్య నాయకులు,కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో స్థానిక షైన్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభ

భగవద్గీత శ్లోకాల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన షైన్ హై స్కూల్ విద్యార్థులు

బోనకల్, సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి): జిల్లాస్థాయి భగవద్గీత శ్లోకాల పోటీల్లో మండల కేంద్రంలోని షైన్ హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈనెల 1వ తారీకు ఖమ్మం లో వాసవి గార్డెన్స్లో విశ్వాహిందూ పరిషత్ ఖమ్మం వారు నిర్వహించిన భగవద్గీత శ్లోకాల పరీక్షల పోటీలకు షైన్ హై స్కూల్ విద్యార్థులు ఎస్.కె. సాజీదా, ఎస్.కె నఫీష,టి.అక్షయ,ఎం.భార్గవి,పి.ప్రణవి,టి. సుస్మిత, ఎం. ఆదిత్య హాజరై ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గజల్ శ్రీనివాస్ షైన్ హై స్కూల్ విద్యార్థులైన ఎస్.కె సాజిదా, ఎస్.కె నఫీషలను ప్రత్యేకంగా శాలువా కప్పి అభినందించారు.ఆ విద్యార్థులకు శుక్రవారం షైన్ హైస్కూల్లో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షైన్ హై స్కూల్ కరస్పాండెంట్ అన్సర్ పాషా, డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్,



ప్రిన్సిపల్ అయిటి పాముల శ్వేత, అడ్మినిస్ట్రేటర్ డేగల వేలాద్రి, మద్దిపాటి దేవి ఆశాలత, తెలుగు ఉపాధ్యాయులు పుల్లా చారి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి ఖమ్మం ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని బాలపేట గ్రామ శివారులో ఖాళీ ప్రదేశములో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ సిఐ ఉదయ్ కుమార్ ఎస్సై శ్రీనివాస్ తన సిబ్బంది వెళ్ళి దాడి చేయగా పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ కు అప్పగించినట్లు టాస్క్ ఫోర్స్ ఏసీపీ సత్యనారాయణ తెలిపారు.మరో ఇద్దరు పరారీ ఉన్నట్లు పేర్కొన్నారు. నిందితుల నుండి రూ 10,400 నగదు, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడిన వారిలో ఎస్ కె. రఫీ,షేక్ హుసేన్,మొగిలి ఉపేందర్,మద్దనపు సత్యనారాయణ, లకావత్ బాలు,జరాల రమేష్,చల్ల అశోక్ పరారీ లో వున్నారు



జోనల్ ఆఫీసర్ ను మర్యాద పూర్వకముగా కలసిన పేరెంట్స్ కమిటీ

ఎర్రుపాలెం ప్రజా జ్యోతి మండల కేంద్రంలో గల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల ను జోనల్ ఆఫీసర్ పి అపర్ణ ను గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకముగా కలసి గురుకులానికి అవసరమైన వనరులు వసతులు కల్పించడం గురించి సమస్యల పరిష్కారం గురించి వారికి తెలియ చేయగా సానుకూలం గా స్పందిస్తూ వారి పరిధిలో పరిష్కరిస్తామని తెలియచేశారు అనంతరం పేరెంట్స్ కమిటీ సభ్యులు వారిని శాలువాతో సత్కరించి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి నందుకు అభినందనలు తెలియ చేశారు ఈ కార్యక్రమం లో పేరెంట్స్ కమిటీ చైర్మన్ పొట్టపింజర చిట్టిబాబు వైస్ చైర్మన్ ముల్లంగి పూర్ణిమ సగ్గుర్తి ముత్యాల రావు వేల్పుల సుధాకర్ ఇనుపనూరి నాగేశ్వర్ రావు కందుకూరి మరియదాస్ పాల్గొన్నారు



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ

బోనకల్ లో ప్లై ఓవర్ కింద గార్డెన్ లో మొక్కలు నాటిన సర్పంచ్



బోనకల్, నవంబర్ 6(ప్రజా జ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి కొండ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్లై ఓవర్ కింద పార్కులో పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, పాలకవర్గ సభ్యులతో కలిసి ఆమె మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి కొండ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా మొక్కలు నాటడంతో సమతుల్యమైన వాతావరణం అందుతుందన్నారు. రాబోయే తరాల వారు ఆరోగ్యంగా ఉండాలంటే మొక్కల పెంపకాన్ని విరివిగా చేపట్టాలని సర్పంచ్ అన్నారు. ప్రతి మొక్క వృక్షంగా ఎదిగే వరకు కాపాడే బాధ్యత గ్రామస్తులదేనని, వారి సహకారంతో అభివృద్ధి సాధ్యమైతుందన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బోనకల్ ఉపసర్పంచ్ బానోతు కొండ, ఫీల్డ్ అసిస్టెంట్ మరీదు కృష్ణవేణి, పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

మధిర ప్రెస్ క్లబ్ సభ్యులకు దీపావళి కానుక



మధిర ప్రజా జ్యోతి దీపావళి పండగను పురస్కరించుకుని మధిర ప్రెస్ క్లబ్ సభ్యులకు గౌరవ అధ్యక్షుల నాళ్ళ శ్రీనివాసరావు, అధ్యక్ష కార్యదర్శులు జీవి ,అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రెస్ క్లబ్ సభ్యులకు దీపావళి ప్రత్యేక కానుకలను అందజేసి వారికి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రెస్ క్లబ్ సభ్యులందరూ సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని, ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మధిర ప్రెస్ క్లబ్ సభ్యులందరూ పాల్గొని ముందస్తు ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

నిరాడంబర సేవానిధి, పేదల బాంధవుడు డాక్టర్ గోపగాని సురేందర్ (ఎంబిబిఎస్ ఎండి డి టి సి డి) కి జన్మదిన శుభాకాంక్షలు

మట్టిలో ఉద్భవించిన మాణిక్యం

సమాజంలో వైద్యుడిని 'నారాయణుడి'తో పోలుస్తారు. కానీ ఆ పదవికి, వృత్తికి పరిపూర్ణమైన అర్థాన్ని ఇస్తూ, నిత్యం పేదల సేవలోనే తన జీవితాన్ని తరింపజేస్తున్న అరుదైన వైద్య శిఖరం డాక్టర్ గోపగాని సురేందర్.



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి గోపగాని సత్యం కమలమ్మ దంపతుల నాలుగో సంతానంగా జన్మించిన సురేందర్, చిన్నతనం నుంచే క్రమశిక్షణ,శ్రమకోర్చే తత్వం, తోటివారి పట్ల ఆప్యాయతను అలవర్చుకున్నారు. నిరుపేద కుటుంబ వాతావరణం,గ్రామీణ నేపథ్యం ఆయనలో సేవా భావాన్ని చిన్ననాడే నూరిపోశాయి. ఆడంబరాలకు,ఆర్భాటాలకు ఆమడ దూరంలో ఉండే ఆయన నైజం ఎందరికో ఆదర్శం. ఉన్నత చదువులు చదివి, వైద్య రంగంలో విశేష గుర్తింపు పొందినప్పటికీ, ఆయన ప్రవర్తనలో ఏనాడూ అహంకారం కనిపించదు.సామాన్యుడిలా ఉంటూ,నిరాడంబరతనే తన భూషణంగా మలచుకున్న మహోన్నత వ్యక్తిత్వం ఆయనది.

విద్యాభ్యాసంలో ప్రతిభ -- ర్యాంకుల ప్రస్థానం

డాక్టర్ సురేందర్ విద్యాభ్యాసం తొలినుంచీ అత్యంత ప్రతిభావంతంగా సాగింది:

పాఠశాల విద్య: ప్రాథమిక విద్య నుండి పదవ తరగతి వరకు ఖమ్మం జిల్లా,కూసుమంచి మండలం,జీళ్ళచెర్వు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదివారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూనే మండల ఫస్ట్ ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు.

ఇంటర్మీడియట్: ఖమ్మంలోని 'ఎక్సలెంట్ జూనియర్ కాలేజీ'లో ఇంటర్మీడియట్ పూర్తి చేసి, పోటీ పరీక్షల్లో విశేష ప్రతిభ చాటారు.

వైద్య విద్య ఎంబీబీఎస్ : హైదరాబాద్‌లోని ప్రముఖ 'డెక్కన్ మెడికల్ కాలేజ్' నుండి ఎంబీబీఎస్ పట్టా పొందారు.

ఉన్నత వైద్య విద్య (ఎండీ , డీటీసీడ్): వరంగల్ 'కాకతీయ మెడికల్ కాలేజ్' నుండి పీజీ పూర్తి చేసి, శ్వాసకోశ,ఊపిరితిత్తుల వైద్య నిపుణుడిగా డీటీసీడ్ , ఎండీ ప్రావీణ్యం సంపాదించారు.

గురువు ప్రోత్సాహం -- వైద్య వృత్తిలోకి అడుగు

డాక్టర్ సురేందర్ జీవితంలో ఆయన గురువు శ్రీరాములు పాత్ర అత్యంత కీలకమైనది. బాల్యంలో సురేందర్‌లోని ప్రతిభను, సేవా నిరతిని గుర్తించిన శ్రీరాములు ఆయనను వైద్య విద్య వైపు నడిపించారు. గురువు ఆదేశాలు,ప్రోత్సాహమే ఆయన డాక్టర్ వృత్తిలోకి అడుగుపెట్టేలా చేశాయి.వైద్య వృత్తి అనేది కేవలం సంపాదన మార్గం కాదు అది పేదలకు సేవ చేసేందుకు దేవుడు ఇచ్చిన ఒక గొప్ప అవకాశం.



గురువు శ్రీరాములు ఈ సందేశాన్ని గుండెల్లో పదిలపరుచుకున్న సురేందర్,పేదలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు.అభాగ్యులకు ఆపద్బాంధవుడు

నిరంతర ప్రజాసేవ

?వైద్యం పూర్తిగా వ్యాపారమయమైన నేటి రోజుల్లో, డాక్టర్ సురేందర్ ఒక ఆశారేఖలా నిలిచారు.?అతి తక్కువ ఫీజుతో వైద్యం: ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకుకి అతి తక్కువ ఫీజుతో, అనేక సందర్భాల్లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తారు.

కరుణార్ద్ర హృదయం: ఆసుపత్రికి వచ్చే రోగులతో మృదువుగా మాట్లాడుతూ, రోగి సగం జబ్బును తన తీపి మాటలతోనే నయం చేస్తారు.

ఉచిత వైద్య శిబిరాలు: గ్రామీణ ప్రాంతాల్లో తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, పేదలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తుంటారు.?కోవిడ్ కాలంలో అతులిత సేవలు కలెక్టర్ ప్రశంసలు ప్రపంచాన్ని వణికించిన కోవిడ్-19 మహమ్మారి సమయంలో డాక్టర్ సురేందర్ అందించిన సేవలు వర్ణనాతీతం.ప్రాణాలను సైతం పణంగా పెట్టి,శ్వాసకోశ సంబంధిత వ్యాధుల నిపుణుడిగా వందలాది మంది కోవిడ్ బాధితులకు నిరంతరం వైద్యం అందించారు.?కరోనా కాలంలో ఆయన చేసిన ప్రాణదాత సేవలకు గుర్తింపుగా,ఆనాటి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రత్యేక పురస్కారం, అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు ఆయన సేవా తత్వానికి దక్కిన నిలువెత్తు సాక్ష్యం.?ఆడంబరాలు లేని పుట్టినరోజు వేడుకలు

శుక్రవారం డాక్టర్ గోపగాని సురేందర్ పుట్టినరోజు. ఎందరో ప్రముఖులు తమ జన్మదినాన్ని భారీ ఆర్భాటాల మధ్య జరుపుకుంటుంటే, డాక్టర్ సురేందర్ మాత్రం తన ఆసుపత్రి సిబ్బంది మధ్యనే ఎంతో నిరాడంబరంగా ఈ వేడుకను జరుపుకున్నారు.?తన



పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక

సేవా కార్యక్రమాలు నిర్వహించారు:

పేదలకు ఉచిత వైద్యం: ఆసుపత్రికి వచ్చిన నిరుపేద రోగులకు ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా వైద్యం అందించారు.

అన్నదాన కార్యక్రమం: ఆసుపత్రి ప్రాంగణంలో అభాగ్యులకు,నిరుపేదలకు, రోగుల బంధువులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.తమ యజమాని, తమ వైద్యుడు చూపించే ఈ ప్రేమానురాగాలకు ఆసుపత్రి సిబ్బంది, రోగులు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు.ప్రజల గుండెల్లో చెరగని ముద్ర నిండు నూరేళ్ల దీవెనలు

తన మధురమైన మాటలతో,మంచి మనసుతో, నిరంతర వైద్య సేవలతో ప్రజల గుండెల్లో నిలిచిన డాక్టర్ గోపగాని సురేందర్ కి జిల్లా ప్రజలు,అభిమానులు,లబ్ధిదారులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.?ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ,పేదల పట్ల అపరిమితమైన కరుణ చూపిస్తున్న డాక్టర్ సురేందర్ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని,ఆయన సేవా ప్రయాణం దిగ్విజయంగా సాగాలని ఆకాంక్షిస్తూ అందరూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ గోపగాని సురేందర్ మాట్లాడుతూ ఉద్వేగభరితమైన గొంతుతో ప్రజల నుండి ఇటువంటి నిస్వార్థమైన ప్రేమను,ఆప్యాయతను పొందడానికి నేను ఏ జన్మలోనో చేసుకున్న అదృష్టమిది. మీ అందరి గుండెల్లో నాకు దక్కిన ఈ స్థానానికి నేను ఎప్పుడు రుణపడి ఉంటాను.నాపై ఇంతటి ప్రేమానురాగాలు కురిపిస్తున్న ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అంటూ భావోద్వేగానికి లోనయ్యారు. వారి కంట వెలువడిన ఆ ఆనందభాష్పాలు,కృతజ్ఞతా భావం అక్కడ ఉన్న వారందరి హృదయాలను కదిలించాయి.

టేబుల్ టెన్నిస్ జాతి స్థాయి కి జానకీపురం క్రీడాకారిణి గద్దల సిరి ఎంపిక

బోనకల్, నవంబర్ 6 (ప్రజా జ్యోతి): జాతీయస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు మండల పరిధిలోని జానకిపురం క్రీడాకారిణి గద్దల సిరి ఎంపికైంది. పంజాబ్ రాష్ట్రం ఫగ్వారా పట్టణంలోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీలో ఈ నెల 14 వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి టేబుల్ టెన్నిస్ చాంపియన్ షిప్ పోటీలకు బోనకల్ మండలం జానకీపురం గ్రామానికి చెందిన గద్దల సిరి ఎంపికయ్యారు.ఈ ప్రతిష్టాత్మక పోటీలలో గద్దల సిరి తన ప్రతిభను చాటనున్నట్లు జిల్లా టేబుల్ టెన్నిస్ సెక్రెటరీడకోచ్ ఓలేటి సాంబమూర్తి ఒక ప్రకటన లో తెలియజేశారు.ఈ సందర్భంగా సాంబమూర్తి మాట్లాడుతూ... గత మూడు సంవత్సరాలుగా నిలకడైన ఆట తీరును కనబరుస్తూ జాతీయ స్థాయి పోటీల్లో విశేష అనుభవం గడించిన గద్దల సిరి ఆకర్షణీయంగా నిలువనున్నదని, నిరంతర సాధనతో క్రీడాకారిణి జాతీయ స్థాయిలో జరిగే ఈ పోటీల్లో ఖమ్మం జిల్లా తరుపున అద్భుత ప్రదర్శన కనబరిచి మెడల్ సాధిస్తుందనే నమ్మకం నాకు ఉందని సాంబమూర్తి పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలలో



పాల్గొనటానికి కోచ్ సాంబమూర్తి మెరుగైన శిక్షణ, పోటీలకు అవసరమైన సహాయ సహకారాలు వల్లే టేబుల్ టెన్నిస్ క్రీడలో రాణిస్తున్నామని,ఈ జాతీయ స్థాయి పోటీల్లో ఫలితాలు సాధించడానికి కృషి చేస్తానని క్రీడాకారిణి గద్దల సిరి అన్నారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు క్రీడల అధికారి తుంబూరి సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో క్రీడా శిక్షణకు చక్కటి సదుపాయాలు అందిస్తున్నారని సిరి అన్నారు. జాతీయ స్థాయి క్రీడల్లో రాణించి ఖమ్మం జిల్లా ఖ్యాతిని జాతీయ స్థాయిలో చాటాలని క్రీడల అధికారి సునీల్ కుమార్ రెడ్డి తెలిపారు. టేబుల్ టెన్నిస్ జిలా అధ్యక్షులు బాలసాని విజయ్, అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ జంగాల సునీల్ కుమార్,జిల్లా సెక్రెటరీడకోచ్ ఓలేటి సాంబమూర్తి క్రీడాకారిణి సిరి కి శుభాకాంక్షలు తెలియజేశారు.తమ కూతురు జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొనడానికి చక్కటి శిక్షణ ఇచ్చిన కోచ్ సాంబమూర్తి కి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కూసుమంచిలో బి.ఎస్. జ్యూయలరీ షాప్‌లో చోరీ..

రూ.35 వేల వెండి పట్టీలతో మహిళల పరార్!

మోడళ్లు చూస్తూ.. గుమస్తాను మాటల్లో పెట్టి చోరీ

ముగ్గురు మహిళల చాకచక్యం.. సీసీ కెమెరాల ఆధారంగా పోలీసుల దర్యాప్తు

ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి ఎస్ఐ సతీష్

పాలేరు ఆర్.సీ నవంబర్ 06 ప్రజా జ్యోతి కూసుమంచి మండల కేంద్రంలోని బి.ఎస్. జ్యూయలరీ బంగారు నగల దుకాణంలో ముగ్గురు మహిళలు చేతివాటం ప్రదర్శించారు. పట్టీలు కొనుగోలు చేసేందుకు వచ్చినట్లు నటిస్తూ గుమస్తా దృష్టి మరల్చి సుమారు ఏడు జతల వెండి పట్టీలను అపహరించిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. చోరీకి గురైన వెండి పట్టీల విలువ సుమారు రూ.35 వేల వరకు ఉంటుందని దుకాణ యజమాని బావుసింగ్ తెలిపారు.వివరాల్లోకి వెళితే.. శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ముగ్గురు మహిళలు నగల దుకాణానికి వచ్చి వెండి పట్టీలు కావాలని అడిగారు. దీంతో గుమస్తా ఉపేందర్ వారికి వివిధ మోడళ్ల పట్టీలను చూపిస్తున్నాడు. ఇదే అదనుగా భావించిన మహిళలు 'ఇదెంత..? అదెంత..?' అంటూ ధరలు అడుగుతూ గుమస్తాను మాటల్లో పెట్టారు. అతడి దృష్టి మళ్లిన సమయాన్ని ఆసరాగా చేసుకుని సుమారు నాలుగు జతల వెండి పట్టీలను చాకచక్యంగా దొంగిలించారు. గుమస్తా విషయాన్ని గుర్తించేలోపే అక్కడి నుంచి జారుకున్నారు.కొద్దిసేపటి తర్వాత పట్టీలు కనిపించకపోవడంతో విషయం తెలుసుకున్న షాపు యజమాని కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన వెంటనే ఎస్ఐ సతీష్ హుటాహుటిన దుకాణానికి చేరుకుని పరిశీలించారు. దుకాణంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు, మహిళలు ఏ మార్గంలో వెళ్లారనే కోణంలో పరిసర ప్రాంతాల్లోని ఇతర దుకాణాల ముందు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సైతం తనిఖీ చేశారు.

అప్రమత్తతతో దర్యాప్తు.. వ్యాపారులకు సూచనలు

ఫిర్యాదు అందిన వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకోవడం, అందుబాటులో ఉన్న సాంకేతిక ఆధారాలను పరిశీలించడం ద్వారా ఎస్ఐ సతీష్ చోరీ కేసు దర్యాప్తుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. నిందితులను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల సీసీ కెమెరాల ఫుటేజీలను సైతం పరిశీలిస్తూ దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని అన్ని దుకాణాల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, వాటిని నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఏదైనా చోరీ ఘటన జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ : తెలంగాణ ఉద్యమకారుడు వేముల లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ వుంటుందని కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఉద్యమకారుడు, సొంత పార్టీ నాయకుడు ఆత్మహత్య చేసుకుని మరణిస్తే కనీసం పట్టించుకోని బీఆర్ఎస్, అలాంటిది ఉద్యమ పార్టీ అని చెప్పుకోవడం విడ్డూరమని అన్నారు. బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు వేముల లక్ష్మణ్ గౌడ్ . బీఆర్ఎస్ పార్టీ కోసం అప్పు చేసి రూ.20 లక్షలు ఖర్చు చేశారు. అప్పులు తీర్చలేక, పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు ఎలాంటి సహాయం అందకపోవడంతో అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నారు. లక్ష్మణ్ గౌడ్ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో పాటు, ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ అయన అందజేసారు. ఎన్నికల్లో లక్ష్మణ్ గౌడ్‌ను వాడుకుని లబ్ధిపోంది, నేడు కనీసం ఆయన కుటుంబాన్ని కూడా స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శించలేదని అయన విమర్శించారు.

గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులు సంయమనంతో ఉండాలి

ఉయ్యూరు టౌన్ సీఐ ఎఎ రామారావు

ఉయ్యూరు టౌన్ ఎన్నికల ఫలితాల అనంతరం పట్టణ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో ప్రత్యర్థుల ఇళ్ల ముందు బాణాసంచా కాల్చడం, వారిని గేలి చేయడం వంటి ఘటనలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇటువంటి చర్యల విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తామని టౌన్ సీఐ ఎఎ రామారావు హెచ్చరించారు "ప్రజలు మీపై నమ్మకం పెట్టుకుని గెలిపించారు. ఆ నమ్మకానికి తగిన హుందాతనంతో ప్రవర్తించాలని, ప్రత్యర్థుల ఇళ్ల ముందు బాణాసంచా కాల్చడం, గేలి చేయడం, రెచ్చగొట్టే నినాదాలు చేయడం వంటి చిల్లర పనులు మానుకోవాలని హితవు పలికారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా ఇతరులను రెచ్చగొట్టి పట్టణ ప్రశాంతతకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదు. బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు

మళ్లీ బండి సంజయ్ కు పగ్గాలు !

కరీంనగర్ : రాజకీయాల్లో మరోసారి బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. కొన్ని నెలల కిందట పార్టీ పగ్గాలు చేపట్టిన ఎన్. రామచంద్రరావును మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అధిష్టానం దాదాపు ఖరారు చేసింది. దీంతో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు తిరిగి ఎంపీ బండి సంజయ్ చేతికి వెళ్లనున్నాయనే ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో జోరుగా వినిపిస్తున్నాయి.2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండేవారు. అప్పట్లో బీజేపీ దూకుడు ఊహించని స్థాయిలో ఉండేది. ఆయన చేపట్టిన ప్రజా సంగ్రామ యాత్ర పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. ఆ సమయంలో పార్టీ కేవలం జాతీయ స్థాయి పార్టీగానే కాకుండా, అధికార బీఆర్ఎస్‌కు ఏకైక ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగింది. దుబ్బాక, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లో చారిత్రాత్మక విజయాలు సాధించడంతో పాటు, జీహెచ్ఎంసీ ఎన్నికల్లోనూ ఊహించని విధంగా ప్రతిపక్ష స్థానాన్ని దక్కించుకుని సంచలనం సృష్టించింది. సంజయ్ అనుసరించిన దూకుడు రాజకీయ శైలి, ప్రభుత్వ వైఫల్యాలపై నిరంతరం పోరాటం చేసే తీరు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేశాయి.అయితే, ఆయన దూకుడుతో పార్టీలో అంతర్గతంగా కొంత అసంతృప్తి చెలరేగడం, కొందరు సీనియర్ నేతలు హైకమాండ్‌కు ఫిర్యాదు చేయడం వంటి పరిణామాల నేపథ్యంలో ఎన్నికలకు ముందే ఆయనను ఆ పదవి నుంచి తప్పించి కిషన్ రెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత పార్టీలో నాయకత్వ మార్పులు జరుగుతూ వచ్చాయి.ప్రస్తుత రాజకీయ సమీకరణాల దృష్ట్యా, రాష్ట్రంలో పార్టీ మళ్లీ పూర్వవైభవం సంతరించుకోవాలన్నా, కేడర్‌లో ఉత్సాహం రావాలన్నా బండి సంజయ్ లాంటి దూకుడుగల నాయకుడే కచ్చితంగా అవసరమని జాతీయ నాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం. పార్టీలో కీలక వ్యూహకర్తగా ఉన్న సునీల్ బన్సాల్ తదితర పరిశీలకులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల అమిత్ షా హైదరాబాద్ పర్యటన సందర్భంగా తెలంగాణలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, అధ్యక్ష మార్పుపై ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. రామచంద్రరావుకు ఎమ్మెల్సీ బాధ్యతలు అప్పగిస్తే, ఖాళీ అయ్యే రాష్ట్ర అధ్యక్ష పీఠాన్ని మళ్లీ బండి సంజయ్‌కే కట్టబెట్టాలనే ప్రతిపాదనపై అధిష్టానం సానుకూలంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.ఒకవేళ బండి సంజయ్‌కు మళ్లీ రాష్ట్ర పగ్గాలు దక్కితే తెలంగాణ రాజకీయాల్లో సమీకరణాలు వేగంగా మారే అవకాశం ఉంది. క్షేత్రస్థాయి కార్యకర్తలతో నేరుగా కనెక్ట్ అయ్యే నాయకుడిగా పేరున్న సంజయ్ రాకతో పార్టీ కేడర్‌లో మళ్ళీ కొత్త జోష్ వస్తుంది. అధికార కాంగ్రెస్ పార్టీ విధివిధానాలపై, వైఫల్యాలపై పోరాటాలు మరింత ఉధృతమయ్యే అవకాశం ఉంది. బీసీ వర్గానికి చెందిన బండి సంజయ్‌కు పగ్గాలు ఇవ్వడం ద్వారా పార్టీ సామాజిక వర్గాల సమీకరణలోనూ బలపడే అవకాశం

ఎర్రుపాలెం గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జోనల్ ఆఫీసర్ అపర్ణ



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గం ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఉన్న సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాల ను జోనల్ ఆఫీసర్ జోన్ (xఎ) పి అపర్ణ శుక్రవారం ఆకస్మిక తనికి చేశారు గురుకుల పాఠశాల ప్రాంగణం క్లాస్ రూమ్స్ డార్మెట్రీ కిచెన్ డైనింగ్ హాల్ స్టోర్ రూమ్స్ అన్నికలియ తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు విద్యార్థినుల తో ప్రత్యేకంగా సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు శ్రద్ధగా చదువుకొని అందరూ మంచి ప్రతిభను కనబరచాలని తెలియ చేశారు గురుకుల పాఠశాల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి తగు సూచనలు చేశారు పిల్లలకు నాన్య మైన విద్య వైద్యం పౌష్టిక ఆహారం మౌలిక వసతులు కల్పించడం లో ఎటువంటి అలసత్వం వహించవద్దని ఆదేశించారు పరిసరాలను ఎప్పటి కప్పుడు పరిశీలిస్తూ సమస్యలను పరిస్కరించాలని తెలియ చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చావా జ్యోతి సీనియర్ వేమిరెడ్డి పరమేశ్వరి సీనియర్ వైస్ ప్రిన్సిపల్ యరమల స్వాతి జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ కోట జాన్సీ పి డి త్రిపుర మధు శ్రీ ధనలక్ష్మి స్టాఫ్ సెక్రటరీ మేరీ లీనా మరియు సిబ్బంది మరియు విద్యార్థినులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి జరుపుకోండి

కాంగ్రెస్ నాయకులకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్.కుమార్ గౌడ్ సూచన

హైదరాబాద్ ఈ నెల 8వ తేదీన దీపావళి రోజున కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అంత ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగ చేసుకోవాలని టీపీసీసీ అధ్యక్షులు మహేష్.కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇందిరమ్మ పేరుతో గతంలో ఎన్నడూ లేని విదంగా పేదలకు కొత్త ఇల్లు ఇవ్వడం జరిగింది ఇది వారికి ఎంతో ఆనందాన్ని ఇచ్చే సందర్భం .. ఈ ఆనందాన్ని వారితో పంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదల కల నెరిన సమయంలో వారితో దీపావళి జరుపుకోవాలని కోరుతున్నాము. గ్రామాల్లో రెండు దఫాలలో ఇల్లు ఇవ్వడం జరిగింది. హైదరాబాద్ లక్ష ఇళ్ల నిర్మాణం దాదాపు పూర్తయింది.

వరంగల్‌లో భారీగా కల్తీ కారం, పసుపు పొడి పట్టివేత.. 2,250 కిలోలు స్వాధీనం

వరంగల్ : నగరంలో కల్తీ ఆహార పదార్థాల తయారీపై అధికారులు కొరడా ఝళిపించారు. మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా కల్తీ కారం, పసుపు పొడిని స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో కరీమాబాద్‌కు చెందిన ఆకుతోట గోపిని అదుపులోకి తీసుకున్నారు.